స్వేద పత్రంపై ఆసక్తి

మహబూబాబాద్‌లోని షాపులో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌ను వీక్షిస్తున్న యజమానులు

జిల్లా కేంద్రంలోని స్వగృహంలో కేటీఆర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ను వీక్షిస్తున్న మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్, తదితరులు

టీవీలు, స్మార్ట్ ఫోన్లలో వీక్షించిన ప్రజలు

తొమ్మిదిన్నరేండ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని ఆదివారం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో 'తెలంగాణ స్వేద పత్రం' పేరుతో విడుదల చేశారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రగతి ప్రస్థానాన్ని కళ్లకు కట్టారు. విధ్వంసం నుంచి వికాసం వైపు, సంక్షోభం నుంచి సమృద్ధి వైపు రాష్ట్రం పయనించిన తీరును వివరించగా, జిల్లా ప్రజలు టీవీలు, స్మార్ట్ ఫోన్లలో ఆసక్తిగా వీక్షించారు.

డోర్నకల్‌లో స్వేద పత్రం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ టీవీలో కుటుంబ సభ్యులతో చూస్తున్న చంటి

మహబూబాబాద్‌లోని మెడికల్ షాపులో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ వీక్షిస్తున్న ప్రజలు

60ఏళ్ల పాలనలో కాళరాత్రులే..

డోర్నకల్ : 60ఏళ్ల కాంగ్రెస్ పాలనలో కాళరాత్రులే. కరెంట్ ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియక రైతులు నానాఇబ్బందులు పడ్డారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక అప్పులబాధతో ఎంతోమంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. సాగు నీళ్లు లేక వలస బాట పట్టారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం కేసీఆర్ పాలనలో దేశంలోనే అగ్రగామిగా నిలిచింది. తప్పుడు ప్రచారంతో ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నాయకులు తెలంగాణలో అభివృద్ధి జరుగలేదనడం వారి అవివేకానికి నిదర్శనం. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మరు. –చంటి, డోర్నకల్

పదేళ్లలో ఎంతో అభివృద్ధి జరిగింది

నర్సింహులపేట, డిసెంబర్ 24: 60 ఏళ్ల సమైక్య పాలనలో అరిగోస పడిన రైతులకు కేసీఆర్ ప్రభుత్వం అండగా నిలిచింది. అనేక సంక్షేమ పథకాలతో ఆదుకున్నది. నాటి కాంగ్రెస్ పాలనలో కరెంట్ లేక, సాగునీరు రాక పొలాలు ఎండి తీవ్ర ఇబ్బందులు పడ్డాం. ఎస్సారెస్పీ కాల్వల్లో తుమ్మచెట్లు మొలిచి నీళ్లు రాని దుస్థితి. కేసీఆర్ వచ్చిన తర్వాత సాగుకు ఢోకా లేదు. పుష్కలంగా పంటలకు నీళ్లు అందినయి. 24 గంటల కరెంట్ ఇచ్చిండు. ఇంకా అనేక పథకాలు అమలు చేసిండు. ఇప్పుడు కాంగ్రెస్ నాయకులు అప్పులు మాత్రమే చూపి, సృష్టించిన సంపదను, ఆస్తులను చూపకుండా అసత్యం ప్రచారం చేస్తున్నారు. వారి మాటలు జనం నమ్మరు.
–యల్లు మధుసూదన్‌రెడ్డి, వంతడపల

కేసీఆర్ ప్రభుత్వంలో సబ్బండ వర్గాలకు లబ్ధి

తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వంలో సబ్బండ వర్గాలకు లబ్ధి జరిగింది. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నాలు చేస్తున్నది. వాటిని వెంటనే మానుకోవాలి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణలో జరిగిన అభివృద్ధిని కళ్లకు కట్టినట్లు వివరించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు కళ్లు తెరవాలి. అనేక పోరాటాలతో రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ విద్యుత్ రంగంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చి రైతులకు మేలు చేసిండు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల సంక్షేమ కోసం అనేక పథకాలను తీసుకొచ్చిండు. కాంగ్రెస్ పార్టీకి పాలన చేతగాక కేవలం విమర్శలు మాత్రమే చేస్తున్నది.
– షేక్ యూసుఫ్, మేస్త్రీ, బేతోలు

భావితరాల కోసం మొక్కలు నాటాలి

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 24: భావితరాల కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని హరిత మిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న అన్నారు. ఆదివారం ఆయన పట్టణంలో ఎమ్మెల్యే మురళీనాయక్‌ను మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. అంతరించిపోతున్న వృక్షసంపదను కాపాడాలని, వాతావరణంలో పెరిగిపోతున్న కాలుష్య నియంత్రణకు మొక్కలను నాటాలన్నారు. కార్యక్రమంలో మాదరబోయిన యాకన్న, దిలీప్, గణేశ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మురళీనాయక్‌కు మొక్క అందజేస్తున్న వెంకన్న

వరిగడ్డి దగ్ధం

కేసముద్రం, డిసెంబర్ 24 : మండలంలోని బోడ మంచ్యా తండాలో విద్యుత్ తీగలు తగిలి వరిగడ్డి దగ్ధం కాగా, ట్రాక్టర్ ట్రాలీ ధ్వంసమైంది. స్థానికుల కథనం ప్రకారం.. బోడమంచ్యా తండాకు చెందిన బోడ మాలు ఆదివారం ట్రాక్టర్‌లో సుమారు 2 ఎకరాల పొలంలో పండిన వరిగడ్డిని తీసుకొస్తున్నాడు. మార్గమధ్యంలో కరెంటు తీగలు అంటుకొని గడ్డి దగ్ధంకాగా, ట్రాక్టర్ ట్రాలీకి నిప్పంటుకొని ధ్వంసమైంది. ఈ ప్రమాదంలో సుమారు రూ.లక్ష నష్టం జరిగినట్లు బాధితులు తెలిపారు.

నారాయణపురం రైతులకు పట్టాలివ్వాలి

కేసముద్రం, డిసెంబర్ 24 : మండలంలోని నారాయణపురం గ్రామ రైతులకు పట్టాలు ఇవ్వాలని ఎంపీటీసీ ధరావత్ రవి ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని హైదరాబాద్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ.. ఎంజాయిమెంట్ సర్వే ప్రకారం ఇప్పటికే కొందరు రైతులకు పట్టాలు ఇచ్చారని, మిగిలిన రైతులకు కూడా ఇవ్వాలని కోరారు. ధరణి పోర్టల్‌లో రైతు పేరు, తండ్రి పేరు అడవి అని ఉండడంతో పట్టాలు ఇవ్వలేకపోతున్నామని అధికారులు చెబుతున్నారని తెలిపారు. ధరణి పోర్టల్‌లో అడవి పేరును తొలగించి రైతులకు పట్టాలు ఇవ్వాలని కోరారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

మరిపెడ, డిసెంబర్ 24 : మరిపెడ మున్సిపల్ కేంద్రానికి రేషన్ డీలర్ భాషిపంగు మైసయ్య ఆదివారం అనారోగ్యంతో మృతిచెందారు. జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, ఓడీసీఎంఎస్ మాజీ చైర్మన్ మహేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ బుచ్చిరెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకుడు అంబరీష మైసయ్య కుటుంబాన్ని పరామర్శించారు. పుష్పగుచ్చం ఉంచి నివాళి అర్పించారు.

అయ్యప్ప నగర సంకీర్తన

నర్సింహులపేట, డిసెంబర్ 24: అయ్యప్ప మాలధారులు ఆదివారం మండలంలోని పడమటిగూడెంలో మణికంఠస్వామిని ఊరేగించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు అయ్యప్ప నగర సంకీర్తనతో గ్రామం మార్మోగింది. వేద పండితులు శివగురుస్వాములు నర్సయ్య, యుగేంధర్,ఆదిరెడ్డి, యాకన్న, నగేశ్, కత్తి, కన్ని స్వాములు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ జరుపుకోవాలి

బయ్యారం, డిసెంబర్ 24 : భక్తి శ్రద్ధలతో క్రిస్మస్ జరుపుకోవాలని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. ఆదివారం ఆయన బయ్యారంలో సెమీక్రిస్మస్, నర్సతండాలో చర్చి ప్రారంభ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. క్రిస్మస్ సందర్భంగా ప్రభుత్వం గిఫ్ట్‌ప్యాక్‌లను పంపిణీ చేయడం హర్షణీయమన్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కంబాల ముసలయ్య, సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, సర్పంచ్ పద్మ, ఎంపీటీసీ శైలజారెడ్డి , మోహన్‌జీ, ఉప సర్పంచ్ కవిత, నాయకులు వెంకటపతి, ప్రభాకర్‌రెడ్డి, రామ్మూర్తి, శ్రీను, మంగీలాల్, రవి పాల్గొన్నారు.

సెమీక్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యేను సన్మానిస్తున్న పాస్టర్ అంత్రేయా

క్రైస్తవుల సమస్యల పరిష్కారానికి కృషి

డోర్నకల్, డిసెంబర్ 24 : క్రైస్తవుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రూ నాయక్ అన్నారు. ఆదివారం డోర్నకల్ డీడీ హైస్కూల్ 230 మంది క్రిస్మస్ గిఫ్ట్‌లు, నలుగురికి కల్యాణ లక్ష్మి, ఎనిమిది మందికి షాదీ ముబారక్ చెక్కులను ఆయన అధికారులతో కలిసి పంపిణీ చేశారు. తొలుత ఆయన ఎన్టీఆర్ సర్కిల్ నుంచి రైల్వే స్టేషన్ వరకు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. క్రైస్తవులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. అనంతరం కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ వైస్ చైర్మన్ మాలోత్ నెహ్రూనాయక్, మున్సిపల్ కమిషనర్ మున్వర్ అలీ, డీటీ వీరన్న, ఎంపీవో మున్వర్ అలీ, ఏపీఎం శంకర్, ఫాస్టర్ అబ్రహం, కాంగ్రెస్ నాయకులు బత్తుల శ్రీనివాస్, మాదా శ్రీనివాస్, తాళ్లూరి హనుమ, తాళ్లూరి గంగాధర్, శీలం శ్రీను, ఎల్లావుల హరికృష్ణ, సుమీర్‌చంద్ జైన్, ఖాదార్ బాబా, రెడ్డిబోయిన భాస్కర్ పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే ఎర్రమట్టి తండాలో ఇటీవల ఉద్యోగం రాలేదని ఆత్మహత్య చేసుకున్న భూక్యా వినయ్ (23) కుటుంబ సభ్యులను పరామర్శించారు.

డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రూనాయక్

క్రైస్తవులకు కానుకలు అందజేస్తున్న ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్

విద్యుదాఘాతంతో రైతు మృతి

నెల్లికుదురు, డిసెంబర్ 24: పంట చేను వద్ద ట్రాన్స్‌ఫార్మర్ ఫీజు సరిచేస్తూ విద్యుదాఘాతంతో రైతు మృతి చెందిన ఘటన నెల్లికుదురు మండలంలో ఆదివారం జరిగింది. ఎస్సై క్రాంతికిరణ్ కథనం ప్రకారం.. శ్రీరామగిరి శివారు వెంకటాపురం గ్రామానికి చెందిన రైతు బుర్ర వేణు(40) మిరప తోటకు నీళ్లు పారిస్తున్నాడు. ఈ క్రమంలో మోటరు ఆగిపోవడంతో ట్రాన్స్‌ఫార్మర్ వద్ద కెళ్లి ఫీజు సరిచేస్తుండగా కరెంట్ షాక్ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం మహబూబాబాద్ ఏరియా వైద్యశాలకు తరలించారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

రైతులకు లేగ దూడలను అందిస్తున్న వోశాల ఫెడరేషన్ గౌరవ అధ్యక్షుడు మహేశ్ అగర్వాల్

రైతులకు లేగ దూడల పంపిణీ

తొర్రూరు, డిసెంబర్ 24: సోమేశ్వర గోశాల ఆధ్వర్యంలో మండలంలోని పెద్ద దుబ్బతండాలో రైతులకు లేగ దూడలను పంపిణీ చేశారు. తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మహేశ్ అగర్వాల్ పదిమంది రైతులకు దూడలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. లేగ దూడలు వ్యవసాయానికి రైతులకు ఉపయోగపడుతాయని, వాటిని పోషించలేని స్థితిలో ఉన్న వారు తిరిగి గోశాలకు అప్పగించాలన్నారు. తెలంగాణ గోశాల రాష్ట్ర అధ్యక్షుడుఎ గాడిపెల్లి రాజేశ్వర్‌రావు, గజ్జల రాధాకృష్ణ, సర్పంచ్ విజయ్‌కుమార్, గోశాల నిర్వాహకులు సంతోష్ పాల్గొన్నారు.

పెన్షనర్లకు ఐటీ మినహాయించాలి

బయ్యారం, డిసెంబర్ 24: పెన్షనర్లను ఆదాయపు పన్ను నుంచి మినహాయించాలని యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు నారాయణ కోరారు. ఆదివారం మండల కేంద్రంలో జిల్లా పరిషత్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రతి నెలా ఒకటో తేదీన పింఛన్లు చెల్లించాలని, ఈహెచ్ఎస్ స్కీం ద్వారా అన్ని ప్రైవేట్, కార్పొరేట్ దవాఖానల్లో ఉచిత వైద్యం అందించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న మూడు డీఆర్లు ప్రకటించాలని, పీఆర్సీ అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాంప్రసాద్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఆర్‌వీ ప్రసాద్, శ్రీనివాస్‌రావు, వెంకటరెడ్డి , వెంకటయ్య, సత్తిరెడ్డి, రమాదేవి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా గౌరవ అధ్యక్షుడు నారాయణ

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★Computer Operators, GNM Nurses, OT-Technicians & Compounders. Cont: Guardian Hospital, Opp: L.B. College, Warangal. Time: 12pm to 2 pm.
NTW-0325

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024, 9640400073.
NT-314383

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిముతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
9182777213
WARANAGAL
9182777556
9182777557
9182777558
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

బాధ్యతలు స్వీకరిస్తున్న ఎస్సైలు దీపికారెడ్డి, జినాథ్

రూరల్ ఎస్సైగా దీపికారెడ్డి బాధ్యతల స్వీకరణ

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 24 : మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ రెండో ఎస్సైగా విధులు నిర్వర్తించిన దీపికారెడ్డి రూరల్‌కు బదిలీ అయ్యారు. ఆదివారం ఆమె బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ ఎస్సైగా పనిచేసిన రాంచరణ్‌ను ఎస్పీ ఆఫీస్‌కు అటాచ్ చేశారు.

మానుకోట టౌన్ సీఐ ఎస్పీ ఆఫీస్‌కు అటాచ్

మానుకోట టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ సతీష్‌ను ఎస్పీ సంగ్రామ్‌సింగ్ పాటిల్ ఎస్పీ ఆఫీస్‌కు అటాచ్ చేసినట్లు పేర్కొన్నారు. రూరల్ పోలీస్ స్టేషన్ సీఐ బీ రమేశ్‌కు టౌన్ సీఐగా (ఇన్‌చార్జి) అదనపు బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు.

మరిపెడ ఎస్సైగా జీనత్..

మరిపెడ, డిసెంబర్ 24 : మరిపెడ ఎస్సైగా ఎన్ జీనత్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన దూలం పవన్ హెడ్‌క్వార్టర్‌కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో మరిపెడలో అదనపు ఎస్సైగా విధులు నిర్వర్తిస్తునన్న జీనాథ్‌కు పూర్తిస్థాయి ఎస్సైగా బాధ్యతలు అప్పగించారు.

యాకమ్మకు ఉత్తమ కథా పురస్కారం

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 24 : మానుకోట పట్టణానికి చెందిన కవి, రచయిత తాళ్లపల్లి యాకమ్మ రచించిన 'ఆరడుగులు' కథకు ఉత్తమ కథా పురస్కారం లభించింది. ఆదివారం ఖమ్మంలోని హార్వెస్ట్ స్కూల్‌లో నిర్వహించిన ఇస్తటిక్ సభలో నిర్వాహకులు రవిమారుతి, సీతారాం పురస్కారం అందించారు. కళాకారులు, ఉపాధ్యాయులు అభినందించారు.

ప్రకృతితోనే సకల వైద్యం

తొర్రూరు, డిసెంబర్ 24: ప్రకృతితోనే సకల వైద్యం అందుతుందని సుశ్రుత ఆయుర్వేద వైద్య ఫౌండర్ ఎనమాల రవి అన్నారు. మండలంలోని గోపాలగిరి గ్రామంలో ఆదివారం నిర్వహించిన ఆయుర్వేద సదస్సులో ఆయన మాట్లాడారు. ఇంగ్లిష్ వైద్యంతో ఆర్థికంగా ఇబ్బందిపడే వారికి తక్కువ ఖర్చుతో ఇంటి పరిసరాల్లోని మొక్కలతో వైద్యం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధర్మారపు శ్రీనివాస్, కల్పవృక్షం వ్యవస్థాపక అధ్యక్షుడు కృష్ణారెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయురాలు పద్మ, ఆర్ఎంపీ వైద్యులు వెంకన్నగౌడ్, వెంకన్న, ప్రకాశ్, భీమయ్య, పరశురాం పాల్గొన్నారు.

ఆయుర్వేద వైద్యుడు రవిని సన్మానిస్తున్న ఆర్ఎంపీ వైద్యులు

క్రిస్మస్ వేడుకలకు ముస్తాబైన డోర్నకల్ సీఎస్ఐ చర్చి

విద్యుత్ దీపాల వెలుగులో సీఎస్ఐ చర్చి

మతసామరస్యానికి ప్రతీక సీఎస్ఐ చర్చి

క్రిస్మస్ వేడుకలకు ముస్తాబు

డోర్నకల్, డిసెంబర్ 24: దక్షిణ భారతదేశంలోనే పేరు కలిగిన క్రైస్తవ ప్రత్యక్ష దేవాలయం డోర్నకల్‌లోని సీఎస్ఐ చర్చి. రాష్ట్రంలో అతిపెద్ద చర్చి మెదక్ తర్వాత రెండో చర్చి డోర్నకల్ చర్చి ఆఫ్ సౌత్ ఇండియా (సీఎస్ఐ) ఎఫిషనీచర్చి. క్రిస్మస్ వేడుకలకు ఈ చర్చి ముస్తాబైంది. రంగు రంగుల విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. సోమవారం తెల్లవారుజామున 4 గంటల నుంచే ప్రత్యేక ఇక్కడ క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేయనున్నారు. క్రీసు సందేశం అందిస్తారు.

మిర్చి తోట ధ్వంసం

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 24 : మండలంలోని కంబాలపల్లిలో శనివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు మిర్చితోటను ధ్వంసం చేశారు. రైతు సందాయా కయ్య కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన యాకయ్య ఎకరం భూమిలో మిర్చి వేశాడు. ప్రస్తుతం పూత కాయ దశలో ఉంది. శనివారం రాత్రి కొందరు గుర్తుతెలియని వ్యక్తులు కావాలని మిర్చితోటను ధ్వం సం చేశారు. సుమారు రూ.2 లక్షలు నష్టం జరిగిందని, రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు యాకయ్య తెలిపాడు.

మిర్చి తోటను ధ్వంసం చేసిన గుర్తు తెలియని వ్యక్తులు

APGVB ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
మరిపెడ శాఖ, మహబూబాబాద్ జిల్లా, రీజినల్ ఆఫీస్: వరంగల్

స్వాధీనతా ప్రకటన
రూల్ 8(1) క్రింద (స్థిరాస్తి కొరకు)

దిగువ సంతకందారు **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, మరిపెడ శాఖ, మహబూబాబాద్ జిల్లా** యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (నెం. 3 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి దిగువ తెలిపిన హామీదారులతోపాటు **రుణగ్రహీత: శ్రీ జాటోత్ సురేష్, తండ్రి లేట్ జాటోత్ బాలు,** R/o. ఇం.నం. 5-146/18A, మరిపెడ టౌన్ & మండలం, మహబూబాబాద్ జిల్లా వారికి **12-07-2023** తేదీగల డిమాండ్ నోటీసు జారీ చేసి, 03-10-2023 తేదీగల వార్తాపత్రికలో ప్రచురించి సదరు నోటీసు తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో తెలిపిన మొత్తం **12-07-2023** నాటికి **రూ. 12,95,754/- (పన్నెండు లక్షల తొంబై ఐదు వేల ఏడు వందల యాభై నాలుగు రూపాయలు మాత్రమే)** మరియు **13-07-2023 నుండి** కాంట్రాక్చువల్ రేట్ వంతున భవిష్యత్ వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొ|| వాటితో కలిపి తిరిగి చెల్లించాల్సిందిగా కోరారు.

రుణగ్రహీత/హామీదారు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడం చేత సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదవబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించి దిగువ సంతకందారు దిగువ వివరించబడిన ఆస్తిని **19 డిసెంబర్, 2023న** స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత/హామీదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవీ నిర్వహించరాదని మరియు సదరు ఆస్తితో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు **12-07-2023** నాటికి **రూ. 12,95,754/- (పన్నెండు లక్షల తొంబై ఐదు వేల ఏడు వందల యాభై నాలుగు రూపాయలు మాత్రమే)** మరియు 13-07-2023 నుండి దానిపై వడ్డీ, వ్యయాలు మొ|| వాటితో కలిపి సదరు మొత్తం కొరకు **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, మరిపెడ శాఖ, మహబూబాబాద్ జిల్లా** చార్జ్‌కు లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను/ హామీదారును మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

స్థిరాస్తి వివరణ
రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నం. 2325/1994, తేది: 01-11-1994, మహబూబాబాద్ జిల్లా ద్వారా తెలియజేయబడిన వరంగల్-ఖమ్మం PWD రోడ్డుకు ఆనుకుని సర్వే నం. 441లోగల 116.48 చ.గజాల విస్తీర్ణం నివాస ఆస్తి కలిగిన ఆస్తి మొత్తం. సరిహద్దులు: తూర్పు: ఫాతిమా ఇల్లు, పడమర: వసురామ్ ప్లాట్, ఉత్తరం: జె. సురేష్ ఖాళీ భూమి, దక్షిణం: 100 అ.రోడ్డు

తేది: 19-12-2023 సం/-
ప్రదేశం: వరంగల్ అధీకృత అధికారి/చీఫ్ మేనేజర్,
A/c No: 73165182263 ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్.

APGVB ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
కేసముద్రం శాఖ, మహబూబాబాద్ (AMH), మహబూబాబాద్ జిల్లా, రీజినల్ ఆఫీస్: వరంగల్

స్వాధీనతా ప్రకటన
రూల్ 8(1) క్రింద (స్థిరాస్తి కొరకు)

దిగువ సంతకందారు **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, కేసముద్రం శాఖ, మహబూబాబాద్ (AMH), మహబూబాబాద్ జిల్లా** యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (నెం. 3 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి దిగువ తెలిపిన హామీదారులతోపాటు **రుణగ్రహీత: శ్రీ మహ్మమద్ ఖాసీమ్, తండ్రి సాయబ్ అలీ & శ్రీమతి మహమ్మద్ షాహెద, భర్త ఖాసీమ్** R/o. ఇం.నం. 1-67/37/A, స్టేషన్ కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా వారికి **06-06-2023** తేదీగల డిమాండ్ నోటీసు జారీ చేసి, సదరు నోటీసు తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో తెలిపిన మొత్తం **06-06-2023** నాటికి **రూ. 2,25,811/- (రెండు లక్షల ఇరవై ఐదు వేల ఎనిమిది వందల పదకొండు రూపాయలు మాత్రమే)** మరియు **07-06-2023 నుండి** కాంట్రాక్చువల్ రేట్ వంతున భవిష్యత్ వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొ|| వాటితో కలిపి తిరిగి చెల్లించాల్సిందిగా కోరారు.

రుణగ్రహీత/హామీదారు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడం చేత సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదవబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించి దిగువ సంతకందారు దిగువ వివరించబడిన ఆస్తిని **19 డిసెంబర్, 2023న** స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత/హామీదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవీ నిర్వహించరాదని మరియు సదరు ఆస్తితో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు **06-06-2023** నాటికి **రూ. 2,25,811/- (రెండు లక్షల ఇరవై ఐదు వేల ఎనిమిది వందల పదకొండు రూపాయలు మాత్రమే)** మరియు 07-06-2023 నుండి దానిపై వడ్డీ, వ్యయాలు మొ|| వాటితో కలిపి సదరు మొత్తం కొరకు **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, కేసముద్రం శాఖ, మహబూబాబాద్ (AMH), మహబూబాబాద్ జిల్లా** చార్జ్‌కు లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను/ హామీదారును మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

స్థిరాస్తి వ